


**19 వ వసంతంలోకి ...**

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 13 జనవరి 2026 పేజీలు 8


# అభివృద్ధిపరంగా రాష్ట్రంలో ప్రతి రోజు పండుగ





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** అభివృద్ధి పరంగా రాష్ట్రంలో ప్రతి రోజు పండుగ వాతావరణం నెలకొందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడ రామవరప్పాడు బ్రిడ్జ్ దగ్గర గల అంబిట్స్ స్కూల్ పక్కన కండ్రిక రోడ్ లో సోమవారం ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలతో పాటు ఎగ్జిబిషన్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. సిరి ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఆయన సతీమణి బొండా సుజాత, కుమారుడు బొండా సిద్దార్ధ హాజరయ్యారు. సంబరాల్లో భాగంగా నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు, కూచిపూడి నృత్య ప్రదర్శన పోటీల్లో గెలిచిన విజేతలకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు బహుమతులు

మిగతా 2లో

# జిల్లాలో ఇసుకను అందుబాటులోకి తేవాలి

**మరో కొత్త రీచ్‌లను గుర్తించి 24 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుకను అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లాలో మరో కొత్త రీచ్‌లను గుర్తించి 24 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుకను ప్రజలకు అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ తో కలిసి నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు.జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం 5 ఇసుక రీచ్ లకు గాను నార్త్ వల్లూరు, రొయ్యూరు, చోడవరం, పడమటలంక 4 ఇసుక రీచ్ లలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రజలు తీసుకునీ వెళ్లడానికి అందుబాటులో ఉన్నదన్నారు. ఐదవ ఇసుక రీచ్ అయిన పాప వినాశనంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నప్పటికీ అది ప్రస్తుతం టెండర్ల దశలో ఉందన్నారు. రాబోయే అవసరాలను దృష్టిలో ఉంచుకొని 24 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తేవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఇసుక

**అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు**

ముమ్మరం చేయాలని సూచించారు. అధికారులు గట్టి నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. సొంత అవసరాలకు ఇసుకను త్రవ్వకుండా నిరోధించాలన్నారు. అదనపు ఎస్పీ వివి నాయుడు, గనులు భూగర్భ శాఖ ఏడి శ్రీనివాస్ కుమార్, మచిలీపట్నం ఇన్చార్జి ఆర్డీవో పోతురాజు, భూగర్భ జల శాఖ ఇన్చార్జి ఏడి చిరంజీవి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, గనుల శాఖ ఏ.జి.కొండారెడ్డి, ఆన్లైన్లో గుడివాడ, ఉయ్యూరు ఆర్డిఓ లు బాలసుబ్రమణ్యం, హేళ షారోన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో జీడీడీపీ, తలసరి ఆదాయ వృద్ధికి కార్యాచరణ



వివరాలు 8 లో

# సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ సామాజిక బాధ్యత

వివరాలు 8లో





## ఉచిత పశు వైద్య శిబిరాల పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో "ఉచిత పశు వైద్య శిబిరాలు" నిర్వహింపబడును. అన్ని మండలాల్లో పశువైద్యాధికారుల సారథ్యంలో రెండు బృందాలను ఏర్పాటుచేసి ఈ శిబిరాలను నిర్వహింపబడును. ఈ ఉచిత పశువైద్య శిబిరాలలో గొర్రెలు, మేకలకు, పెద్ద పశువులకు, లేగ దూడలకు ఉచితంగా నట్టల నిర్మూలన మందులు త్రాపించబడును. గొర్రెలకు బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, కోళ్లలో కొక్కెర తెగులు నివారణ టీకాలు వేయబడతాయి. అనారోగ్య పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడును. కావున రైతు సోదరులు ఈ ఉచిత పశువైద్య శిబిరాలలో అందించే పశు వైద్య సేవలు పొందవలసిందిగా కోరడమైనది. ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ ఈ ఉచిత పశు వైద్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.

## నేషనల్ బ్యాడ్మింటన్ విన్నర్ సూర్య చరిష్మాను అభినందించిన ఎంపీ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** అత్యున్నత క్రీడా నైపుణ్యంతో యోనెక్స్ సన్ రైజ్ 87వ బ్యాడ్మింటన్ జాతీయ సీనియర్ వుమెన్ విభాగంలో విజేత గా నిలిచిన తమిరి సూర్యచరిష్మ ను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. గతేడాది డిసెంబర్ 22 వ తేదీ నుంచి 28 వరకు విజయవాడ పటమట లోని చెన్నుపాటి రామయ్య ఇండోర్ స్టేడియంలో 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ -2025 జరిగింది..ఈ ఛాంపియన్ షిప్ -2025 లో సీనియర్ వుమెన్ విభాగంలో విన్నర్ గా నిలిచిన విజయవాడకు చెందిన సూర్యచరిష్మ ను సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాయలం, ఎన్టీఆర్ భవన్‌కి ఆహ్వానించి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తను సాధించిన మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ కు చరిష్మా చూపించింది. చరిష్మా అభిరుచి తెలుసుకుని చిన్నప్పటి నుంచి బ్యాడ్మింటన్ క్రీడలో ప్రోత్సహించినందుకు తండ్రి నవీన్ బాబు ను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. తనని అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ కి సూర్యచరిష్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ కోచ్ కె.భాస్కర్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ యొక్క ఆవశ్యకతపై అవగాహన



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షిరిన్ బేగం సూచనల మేరకు వన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు,టు ట్రాఫిక్ ఏసిపి వంశీధర్ ఆధ్వర్యంలో సోమవారం వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీఎస్ఆర్ స్టాట్యూ దగ్గర విట్ విశ్వవిద్యాలయం అమరావతి యొక్క సుమారు 1500 మంది విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి, విద్యార్థులకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ మరొకసారి మానవ జన్మ ఉంటుందో తెలియదు కానీ ఆ దేవుడు మనకు కేటాయించిన పని చేయమని మనలను మన తల్లిదండ్రుల కడుపులో నుండి ఈ భూమి మీదకి తీసుకొచ్చారని, కేవలం తలకి హెల్మెట్ పెట్టుకోకుండా ఉండడం వల్ల రోజురోజుకీ చాలామంది మృత్యువాత పడి మన తల్లిదండ్రుల శోకానికి కారణం అవుతున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి కన్న తల్లిదండ్రులకు శోకానికి కారణం కాకూడదని, మన తల్లిదండ్రులు మన మీద పెట్టుకున్న నమ్మకాల నిలబెట్టాలి అంటే మనం రోడ్డు మీదకు రావడానికి బైక్ తీయడం కన్నా ముందుగానే హెల్మెట్ ధరించి దాని తర్వాతనే వాహనం తీసి నడిపి క్షేమంగా గమ్య స్థానానికి చేరాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 ఇంచార్జ్ కృష్ణ, సెక్టర్ 2 సిఐ సురేష్, ఆర్ఎస్ఐ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిపరంగా రాష్ట్రంలో ప్రతి రోజు పండుగ





(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న దివ్యాంగురాలను ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతి అందజేశారు. అలాగే ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా భోగి మంటలను వెలిగించి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నిరాశ, నిస్పృహలతో ఏ పండుగ సంతోషంగా జరుపుకోలేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంక్రాంతి పండుగను చాలా ఆనందంగా జరుపుకుంటున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పరంగా రాష్ట్రంలో ప్రతి రోజు పండుగ వాతావరణం నెలకొని వుంటుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కనిపించని సంక్రాంతి శోభ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలం దరిలో కనిపిస్తోందన్నారు. గ్రామీణా ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా సంక్రాంతి శోభ వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ జనసేన నాయకులు బొలిశెట్టి వంశీ, 1వ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని సురేష్, ప్రోగ్రామ్స్ ఆర్గనైజర్స్ కంచి ధనశేఖర్, బత్తుల కొండ, చింతల అనిల్, గొట్టుముక్కల వెంకీలతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించండి



### జిల్లాస్థాయి పీజీఆర్ఎస్-రెవెన్యూ క్లినిక్‌కు 88 అర్జీలు

### కార్యక్రమానికి 85 రెవెన్యూ యేతర అర్జీలు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబద్ధతతో, నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్, మరో సమావేశ మందిరంలో నాన్ రెవెన్యూ పీజీఆర్ఎస్ అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 85 రెవెన్యూ యేతర అర్జీలురాగా వీటిలో పోలీసు శాఖకు 19, పురపాలన 15, పంచాయతీరాజ్ 10, డీఆర్డీఏ 8, వైద్య ఆరోగ్యం 5, పౌర సరఫరాల శాఖకు 4 అర్జీలు వచ్చాయి.

అదేవిధంగా విద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు మూడు చొప్పున, రహదారులు-భవనాలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఇరిగేషన్, రవాణా, డ్వామాలకు రెండు చొప్పున అర్జీలు అందాయి. కార్యక్రమంలో రెవెన్యూ క్లినిక్‌కు 88 అర్జీలు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో జాప్యానికి తావులేకుండా పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారుల సహకారంతో నిర్దేశ గడువులోగా అర్జీలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు.

## ముగిసిన 'ఖాదీ మహోత్సవం' 10 రోజుల్లో రికార్డు స్థాయి అమ్మకాలు




**విజయవాడ, మేజర్ న్యూస్ :** చేనేత కళాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో గత పది రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహించిన 'ఖాదీ మహోత్సవం' ప్రదర్శన నేటితో విజయవంతంగా ముగిసిందని, ప్రదర్శనకు నగర ప్రజల నుండి అనూహ్య స్పందన లభించడమే కాకుండా, విక్రయాల్లో సరికొత్త రికార్డులు నమోదయ్యాయని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర సంచాలకులు డా. ఎస్. గ్రీప్, సహాయ సంచాలకులు ఆర్.ఎల్.ఎన్. మూర్తి లు తెలిపారు. జనవరి 3వ తేదీన మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభమై గత పది రోజులుగా ఈ ప్రదర్శనలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఖాదీ విక్రేతలు, చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను ప్రదర్శనల ద్వారా దాదాపు రూ. 2 కోట్ల 20 లక్షలకు పైగా అమ్మకాలు జరిగాయన్నారు.ఈ ఏడాది ఖాదీ వస్త్రాలకు, హస్తకళా రూపాలకు ప్రజల నుండి భారీ ఆదరణ లభించిందని, గత ఏడాదితో పోలిస్తే ఈసారి అమ్మకాలు గణనీయంగా పెరిగి, రికార్డు స్థాయి టర్నోవర్‌ను సాధించినట్లు తెలిపారు. స్వచ్ఛమైన ఖాదీ వస్త్రాలు, సిల్క్ చీరలు, రెడీమేడ్ దుస్తులతో పాటు చేతితో తయారు చేసిన గృహాలంకరణ వస్తువులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు. పర్యావరణ హితమైన ఖాదీని ధరించడం ద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా గ్రామీణ కార్మికులకు మనం అండగా నిలుస్తున్నామని, ఈ ప్రదర్శనను ఇంతటి ఘనవిజయం చేసిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నేటితో ఈ ప్రదర్శన ముగిసినప్పటికీ, ఖాదీ ఉత్పత్తుల పట్ల ప్రజల్లో పెరిగిన ఈ ఆసక్తి భవిష్యత్తులో మన నేతన్నలకు మరింత ఉపాధిని కల్పిస్తుందని డా. ఎస్. గ్రీప్, సహాయ సంచాలకులు ఆర్.ఎల్.ఎన్. మూర్తి లు ఆశాభావం వ్యక్తం చేశారు. ముగింపు కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కే. ప్రియాంక, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఎం. మధు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీను కలిసిన ఎన్.ఎ.టి.ఎ. ప్రెసిడెంట్ కంచర్ల కిషోర్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ ప్రెసిడెం ట్ (ఎన్.ఎ.టి.ఎ.)గా ఎన్నికైన కంచర్ల కిషోర్ మర్యాద పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసి సంక్రాంతి శుభాకాంక్ష లు తెలిపారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కి సోమవారం విచ్చేసిన కంచర్ల కిషోర్ కు అభినందనలు తెలిపి శాలువాతో ఎంపీ కేశినేని శివనాథ్ సత్కరించారు. రాష్ట్రాభివృద్ధి, ఎన్టీఆర్ జిల్లా, కృష్ణాజిల్లా అభివృద్ధి కి నాట్స్ తరుపున సహకారం అందిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ కి కంచర్ల కిషోర్ తెలిపారు.

# శారీరకద, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలంటే క్రీడలు తప్పనిసరి

## వీర్నాల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలాజీ వెల్లడి




**పెడన, మేజర్ న్యూస్ :** యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలనే అలాగే మహిళలలో దాగివున్న సృజనాత్మకతను వెలుకి తీసేందుకే రంగవల్లుల నిర్వహించామని వీర్నాల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వీర్నాల బాలాజీ తెలిపారు. ఈ మేరకు సంక్రాంతి సందర్భంగా మహిళలకు రంగవల్లులు యువతకు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు గత నాలుగు రోజులుగా మచిలీపట్నం, పెడన నియోజకవర్గం లో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నేటి పరిస్థితుల్లో యువతను అసాంఘిక కార్యకలాపాల నుంచి దూరంగా ఉంచి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సానుకూల దిశలో మలచడంలో వీర్నాల ఫౌండేషన్ దోహదపడుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువతీ, యువకులు కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా, క్రీడలు, సామాజిక కార్యక్రమాల ద్వారా ఆనందంగా, బాధ్యతాయుతంగా పండుగను జరుపుకోవాలని వ్యవస్థాపకుడు బాలాజీ కోరారు. రంగవల్లుల పోటీలలో గెలిచిన వారికి నాయకులు బహుమతులు ప్రధానం చేశారని చెబుతూ మొదటి బహుమతి 25,వేలు ద్వితీయ బహుమతి 15వేలు, తృతీయ బహుమతి 10వేలు రూపాయల నగదు బహుమతిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ డి రాజ్యలక్ష్మి ఎంపీడీవో శైలజ కుమారి, గూడూరు ఎస్సై కేఎన్వి సత్యనారాయణ, డి వై ఈ వో శేఖర్ సింగ్,డీసీ చైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి నాయుడు,గూడూరు పిఎసిఎస్ చైర్మన్ తలుపుల వెంకటకృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యువతలో నూతన ఉత్తేజాన్ని నింపిన స్వామి వివేకానంద పూర్తి ప్రదాత అని విఎంసి చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద 136వ జయంతి ఉత్సవాలు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మండలి రామ్మోహన్రావు, దాసినేని శ్రీనివాసరావు, మెగావత్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## భరతజాతి దిశా నిర్ధేశకుడు వివేకానంద





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** భరతజాతి దిశా నిర్ధేశకుడు స్వామీ వివేకానంద అని ప్రముఖ సంఘ సేవకుడు, భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని సింగలూరులో యువజన దినోత్సవాల్ని సోమవారం భాగ్యవిదాత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యువజనోత్సవాల సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ ఫైనాన్షియల్ సలహాదారు గద్దె సోమరాజు మాట్లాడుతూ కష్ణాజిల్లాకు మాత్రం డాక్టర్ బండారు అన్నా హజారేగా చెప్పవచ్చు నన్నారు. గ్రామాల్లో రాజకీయాలు చోటు చేసుకున్నపుడే అభివద్ధి కుంటు పడుతుందన్నారు. భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి బండారు సరస్వతి మాట్లాడుతూ అంతటి కరోనాలో కూడా సింగలూరు వాసులకు కరోనా రాలేందంటే...అంత పచ్చని పల్లె తమ సింగలూరు అని కొనియాడారు. అలాంటి గ్రామానికి ఎవరైనా మేలే చేయాలని కీడు మాత్రం చేయకూడదని సూచించారు. గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చినమాస్టారు) మాట్లాడుతూ సింగలూరు ఈ విధంగా అభివద్ధి చెందేందుకు నడుం బిగించిన డాక్టర్ బండారును సింగలూరుకు మరొక వివేకానందునిగా చెప్పవచ్చునని కొనియాడారు. తొలుత వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బండారు సరస్వతితో పాటు హైదరాబాదు దిల్‌షుక్ నగర్ శుభం చిల్డ్రన్స్ వేర్ అధినేత కౌశిక కష్ణ సంయుక్త సౌజన్యంతో వద్దులు, విద్యార్థులు, మహిళలకు దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోట పైడేశ్వరరావు, ఉద్దంటి నాగ మల్లేశ్వరరావు, మాచర్ల రమణయ్య, బిట్రా అర్జునరావు, చిలుకోటి లక్ష్మణరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సంఘ నాయకులు సమాజంలో రోల్ మోడల్స్‌గా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉద్యోగ సంఘ నాయకులు సాటి ఉద్యోగులకు, సమాజానికి రోల్ మోడల్స్ గా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్, పర్యావరణహిత జ్యూట్ బ్యాగ్ లను సోమవారం సంఘ నాయకులు కలెక్టర్ డీకే బాలాజీ,జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ లను కలిసి అందజేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాంతం సమాజ ఉద్ధరణ కోసం కృషి చేశారన్నారు. ఆయన ప్రేరణతో ఉద్యోగులు, సంఘ నాయకులు సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే సామాజిక బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులు ఈ-ఆఫీస్ విధానంలో ఫైళ్లు పరిష్కరించడం,ఉపాధ్యాయులు నూతన బోధనా విధానాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందేలా చొరవ చూపాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ పేరుతో పర్యావరణానికి హాని చేయని నారసంచులను తయారు చేసి పంపిణీ చేయడం అభినందనీయమని సంఘ నాయకులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు మెరుగు వేణుగోపాలరావు,దేవరపల్లి కోటయ్య, మహిళా నాయకురాలు కూతాడి పార్వతి,మద్దాల వెంకటేశ్వర రావు, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి కార్యదర్శిగా కృష్ణమోహన్



**మొవ్వ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదపూడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా జి. కృష్ణమోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సర కాలంగా పూర్తి అదనపు బాధ్యతలతో అప్పటి పెదసన గల్లు గ్రామపంచాయతీ కార్యదర్శి వి. ప్రభు కుమార్‌ను ఈ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నియమించారు. ఆయన ఇటీవల పమిడి ముక్కలమండలం చోర గుడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదిలీ కావడంతో పెదపూడి కి యద్దనపూడి గ్రామ కార్యదర్శి లోయ నాగకళావతిని ఇన్చార్జిగా ఎంపీడీఓ సుహాసిని నియమించారు. రెగ్యులర్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కృష్ణ మోహన్ పాలకోడూరు మండలం వేంద్ర గ్రామపంచాయతీ నుంచి బదిలీపై కృష్ణా జిల్లాలోని పెదపూడి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి ఎంపీడీవో దయాల సుహాసినికి జాయినింగ్ రిపోర్టు అందజేశారు. ఆయనను సచివాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## చెత్త బండ్లు పంపిణీ




**మొవ్వ మేజర్ న్యూస్:** మండలంకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణ కోసం మంజూరైన 21 తోపుడు చెత్త సేకరణ బండ్లను సోమవారం పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ తోపుడు బండ్లలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా తీసుకొని చెత్త సంపద కేంద్రాలకు తరలించడం కోసం మంజూరైన 21 వాహనాలను ఆయా కార్యదర్శులకు అందజేశారు. మండలంలోని కూచిపూడి, మొవ్వ, పెద్దరాయుడుతోట, మొవ్వపాలెం, గ్రామ పంచాయతీలకు తప్ప మిగిలిన 17 పంచాయితీలకు కేటాయించిన బళ్లను ఎం.పీ.డి.ఓ.డి. సుహాసిని, డిప్యూటీ ఎం.పీ.డీ.ఓ.లు. పి. శ్రీనాథ్, శ్రీలక్ష్మి అందజేశారు.

## ఘనంగా గెట్ టు గెదర్



**విస్సన్నపేట మేజర్ న్యూస్:** విస్సన్నపేట కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా గెట్ టు గెదర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ కమిషనర్ సునీల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గూర్చి గోపు సత్యనారాయణ కలెక్టర్‌తో ముచ్చటించడం జరిగింది. జిల్లాలో బడుగు, బలహీన వర్గాలకు కలెక్టర్ అందిస్తున్న సేవలను సత్యనారాయణ కొనియాడి, ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చేనేత కార్మికులకు కూతమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇందులో భాగంగానే చెల్లింపునకు ఆప్కో నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ కుల రత్నం అన్నారు సోమవారం స్థానిక వీవర్స్ కాలనీలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొల్లూరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బకాయిల చెల్లింపునకు ఆప్కో నిర్ణయం చేనేత సహకార సంఘాల ఖాతాల్లో రూ.5 కోట్ల బకాయిల జమ చేశారని, గత నెలలో రూ.2.42 కోట్ల బకాయిలను చెల్లించిన ఆప్కో చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు. చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత సంక్రాంతి ముంగిట శుభవార్త తెలిపారు. ఆప్కో బకాయిల్లో రూ.5 కోట్లు చెల్లించనున్నట్లు వెల్లడించారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు సోమవారం చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో బకాయిలు జమ చేయడానికి ఆప్కో సిద్ధమైంది. చేనేత సహకార సంఘాల ఆర్థిక బలోపేతానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని,. నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి పొందేలా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అదే సమయంలో సామూహికంగా చేనేత సహకార సంఘాల ద్వారా లబ్ధి కలిగేలా మరికొన్ని పథకాలు వర్తింపజేస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు నూతన కొనుగోళ్లను సైతం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండే రాఘవ, పర్చూరు దుర్గాప్రసాద్, ఘంటసాల రాజమోహన్రావు, బట్టు పెద్ద నరసింహారావు, బట్టు వీర మోహన్ రావు, మాచర్ల గిరిజ, టం టం పూర్ణచంద్రరావు, కౌతవరపు కోటేశ్వరరావు, పోలిశెట్టి లంకేశ్వరరావు, గోలి ఆదినారాయణ, మునగాల శ్రీనివాసరావు,,షేక్ బాబావలి, కొల్లూరు ఇమ్మానుయేల్, కైతేపల్లి రాజేశ్వరరావు, తదితరులు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛ -కృష్ణ స్వచ్ఛత కోసం మేము సైతంలో అందరూ భాగస్వాములు కావాలి





**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** మన భారతీయ సంస్కృతి తరతరాలకు చేరాలంటే గ్రామాల్లో ఇలాంటి పండగలు నిర్వహించుకోవడం ఎంతో అవసరమని జిల్లా పంచాయతీ శాఖ అధికారిని డాక్టర్ జె.అరుణ పిలుపునిచ్చారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశాలు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని రీతిలో ముందస్తు సంక్రాంతి సంబరాల గ్రామసభలను డిపిఓ అరుణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గం పరిధిలోని గంగూరులో గ్రామపంచాయతీలో జరుగుతున్న ముందస్తు సంక్రాంతి సందడిలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు, సమృద్ధి సంతోషాన్ని తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.గ్రామ పంచాయతీల బలోపేతంతో పాటు పల్లెల్లోని పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యల్లో లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 'స్వచ్ఛ నిర్వహిస్తున్న స్వచ్ఛ సంక్రాంతి మంచి ఫలితాలను తెచ్చిపెట్టిందన్నారు.ఈ క్రమంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని,జిల్లా వ్యాప్తంగా ఉత్తమ పారిశుధ్య నిర్వహణ చేపట్టిన మూడు గ్రామ పంచాయతీలను ఎంపిక చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఈ మేరకు ప్రత్యేక పారిశుధ్య నిర్వహణలో ముందున్న మూడు గ్రామ పంచాయతీలకు ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర వేడుకల్లో పురస్కారాలను ప్రదానం చేయనున్నట్టు వెల్లడించారు. అదే విధంగా స్వచ్ఛతకు -మేము సైతం అనే కార్యక్రమానికి డిపిఓ తొలి సంతకాన్నిచేసి ఆమె శ్రీకారం చుట్టారు. తొలుత ఇతర దేశాలు పొరుగు రాష్ట్రాలలో ఉంటూ స్వగ్రామాలకు తిరిగి వచ్చేవారి ఆశ్చర్యపోయేలా గ్రామాలను సర్వాంగ సుందరంగా పంచాయితిలు తీర్చి దిద్దటం కృష్ణమ్మ జిల్లాలో తన ఆధ్వర్యంలో నిర్వహించడం తనకు ఎంతో గర్వకారంగా ఉందన్నారు.ఈ సందర్భంగా జరిగిన గంగిరెద్దుల విన్యాసాలు, ముగ్గుల పోటీలు ఇతర కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతో ఆకర్షించాయి. అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు సంక్రాంతి సంబరాలపై పంచాయతీల ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఉయ్యూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి పి రాజేష్, ఎంపీడీవో బండి ప్రణవి ఇతర ప్రజా ప్రతినిధులు గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రతిభ కనబరుస్తున్న యువ క్రికెటర్ ధనదీప్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంకు చెందిన యువ క్రీడా కారుడు ధనదీప్ క్రికెట్ పోటీలలో అందరినీ అలరిస్తూ మంచి పేరుకు తెచ్చుకుంటున్నాడు. మంగళగిరి లోని క్రికెట్ స్టేడియంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా అండర్ -12 కేటగిరీలో క్రికెట్ టీమ్ సెలెక్షన్స్ జరుగుతున్నాయి. కృష్ణా జిల్లా జట్టు ఎంపిక కోసం ప్రతిభా వంతులైన క్రికెట్ ఆటగాళ్లను గుర్తించేందుకు పోటీలను నిర్వహిస్తున్నారు. అక్కడ జరుగుతున్న ఈ పోటీలలో మచిలీపట్నం కు చెందిన రవడ ధనదీప్ అద్భుత ప్రదర్శన తో అందర్నీ ఆకట్టుకుంటున్నాడు.కుడి చేతి వాటం ఆటగాడు, ఓపెనర్ గా తొలి రెండు మ్యాచ్ లలో చక్కటి ప్రదర్శన చేసి అందరినీ అలరిస్తున్నాడు. తొలి మ్యాచ్ లో సెంచరీ సాధించటమే కాకుండా నాట్ ఔట్ గా నిలవడం విశేషం. రెండవ మ్యాచ్ లో సైతం రాణించి 63 పరుగులు సాధించాడు.సాంకేతిక పరంగా చక్కటి ఆటను ప్రదర్శిస్తు అందరిని,ఆకట్టుకుంటున్నాడు.భారీ స్కోరులు సైతం సాధించ దగ్గ ఆటగాడిగా ప్రశంసలు అందుకుంటున్నాడు.అంతేకాకుండా పటిష్టమైన బౌలింగ్ ను సైతం అలఓకగా ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తుండటం విశేషం. ఈ చిన్నారి పట్టణంలోని ఎస్.ఆర్.ప్రైమరీ స్కూల్ లో విద్యను అభ్యసి స్తున్నాడు. తండ్రి ఆర్.రామకృష్ణ బెల్ కంపెనీలో ఉద్యోగి కాగా,తల్లి ఆర్.లక్ష్మీ గృహిణి. ప్రస్తుతం కృష్ణా జిల్లా అండర్ 12 కేటగిరీ క్రికెట్ టీం సెలెక్షన్స్ జరుగుతున్నాయి. ధనదీప్ మిగిలిన మ్యాచ్ లలో కూడా చక్కటి ప్రదర్శన కనబరిస్తే తప్పకుండా ఎంపిక అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## బాబాయ్ మిలటరీ హోటల్ ప్రారంభంలో ఎమ్మెల్యే యార్లగడ్డ



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయ వాడ రూరల్ మండలం రామ వరపాడు గ్రామం పంచాయతీ బల్లెం వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబాయ్ మిలటరీ హోటల్ & క్యాటరింగ్‌ని ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొల్ల ఆనంద్ కి శాసనసభ్యులు వెంకట్రావు శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రావటంతో రామవరపాడు బల్లెం వారి వీధి అంతా జనంతో కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా కొల్ల ఆనంద్ మాట్లాడుతూ ఈ హోటల్ ని ఎమ్మెల్యే చేతుల మీద ప్రారంభిం చినందుకు సంతోషంగా ఉందని,అందరికీ అందుబాటులో నాణ్యమైన రుచిగల ఆహారాన్ని అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీకోసంకి గైర్హాజరైన వారిని గుర్తించి షోకాస్ నోటీస్ జారీ చేయాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జి డీఆర్ఓ కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు డీఎస్పీ చప్పిడి రాజా, మెప్మా పీడీ సాయిబాబుతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు.అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వద్ద 272 అర్జీలు, పోలీస్ 72, విద్యుత్ శాఖ వద్ద 56 అర్జీలు అత్యధికంగా పెండింగ్లో ఉన్నాయని, దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే ముందు వచ్చిన అర్జీలపై తప్పనిసరిగా సమీక్షించుకుని వెళ్లాలని సూచించారు. ఎండార్స్మెంట్ సరైన రీతిలో చేయకపోతే అర్జీలు ఓపెన్ అవుతున్నాయని, సక్రమంగా చేయాలని చెబుతూ మండల స్థాయి అర్జీలను సైతం పర్యవేక్షించాలని చెప్పారు. కొంతమంది అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి గైర్హాజరవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి షోకాస్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, ఉద్యాన శాఖ అధికారిణి జే జ్యోతి, జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, మార్క్ ఫెడ్ డీఎం మురళీ కిషోర్, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి సోమశేఖర్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారిని శుభ్రపరిచిన శానిటేషన్ సిబ్బంది



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జనవరి 12 :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని సిమెంట్ రోడ్డు, వైఎస్సార్ బ్రిడ్జి నుండి ఊరు చివర వరకు గల మెయిన్ రోడ్డులను సోమవారం టాంకర్ల తో నీటితో రోడ్లను కడిగించి శుభ్రపరిచారు. గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు నేతృత్వంలో శానిటేషన్ అధికారి పవన్ కుమార్ పర్యవేక్షణలో శానిటేషన్ సిబ్బంది అపరిశుభ్రంగా వున్న రోడ్లను శుభ్రపరచడంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసి, కార్యదర్శి నరసిహారావు, శానిటేషన్ అధికారి పవన్ కుమార్, నిర్వాహకులు మురాల నరేష్, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎజెఎల్ నరసిహారావు మాట్లాడుతూ రోడ్లను రోజువారీ పారిశుధ్య నివారణా చర్యలు చేపట్టినప్పటికీ మెయిన్ రోడ్డుపై పశువుల వ్యర్థాలతో అపరిశుభ్రంగా వుండడంతో నీటితో కడిగి శుభ్రపరచడం జరిగిందని, యిదే రీతిలో మిగతా ప్రధాన రోడ్లను శుభ్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మురాల నరేష్, పంచాయతీ సిబ్బంది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి అవార్డు రావటం పట్ల హర్షం



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ట్రస్టు సేవాభావంతో నిర్వహిస్తూ, హెరిటేజ్ ఫుడ్స్ను సమర్థవంతంగా నడుపుతూ సమర్థ నాయకత్వాన్ని నిరూపించుకుంటున్న నారా భువనేశ్వరి జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక సంస్థ ఇండియన్ డైరీ అసోసియేషన్ వారిచే ఔట్ స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డు -2025 అందుకోవటం సంతోషకరమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్ అన్నారు. నారా భువనేశ్వరికి అవార్డు రావటం పట్ల సం తోషం వ్యక్తంచేస్తూ సోమవారం చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో వేడుకలు నిర్వహించారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువనేత మండలి వెంకట్రామ్ ముఖ్య అతిధిగా పాల్గొని టీడీపీ నేతలతో కలిసి కేక్ కట్చేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప కుమార్, టీడీపీ నేతలు నాదెళ్ల వెంకట నరసయ్య, మల్లంపల్లి శివరామకృష్ణ, బుల్లా కిషోర్, టీఎన్టీయూసీ రాష్ట్ర నేత కైతేపల్లి దాస్, ప్రిన్సిపాల్ మదుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతామందిరంలో మహిళల పూజలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ధనుర్మాసోత్సవాల సందర్భంగా స్థానిక శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలోని గీతామందిరంలో సంక్రాంతి సందర్భంగా మహిళలు వేడుకలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గీతామందిరంలో రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెళ్లను ఏర్పాటుచేసి పూలతో అలం కరణలు చేసి రంగవల్లుల చుట్టూ తిరుగుతూ సంప్రదాబద్ధంగా గొబ్బెళ్ల పాటలుపాడుతూ సందడిచేశారు. గోదా కృష్ణ భక్తబృందం మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం నేతలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



## అలరించిన కూచిపూడి నృత్యాంశాలు

**మొవ్వ మేజర్ న్యూస్:** నాట్య క్షేత్రశీ కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో నిర్వహించినహిందూ సమ్మేళనం సందర్భంగా సోమవారం రాత్రి కూచిపూడిలోనిపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు ఆహుతులను అలరింపజేశాయి. నాట్య కళా పీఠం ఉపప్రధానా చార్యులు డాక్టర్ చింత రవి బాలకృష్ణ శిష్యులైన కూచిపూడినృత్యాలయనాట్య ఇన్స్టిట్యూషన్ నిర్వాహకులు యశస్విని, దివ్యశ్రీ శిష్య బృందం, సంధ్య శ్రీ వైష్ణవి, దీవెల సంధ్య శిష్య బృందం ప్రదర్శించిన ప్రదర్శించిన పలునా ట్యంశాలకు శ్రీశ్రీశ్రీ ఆదిత్యానంద భారతి స్వామీజీ (లలిత పీఠం, నూజివీ డు), వాసుదేవ కృష్ణ చరణ్ (పెద ముత్తేవి శ్రీకృష్ణాశ్రమం) ఆశీస్సులు లభించాయి.

## సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన బరిలు ధ్వంసం

### మండల్ లెవెల్ కమిటీ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు




**హనుమాన్ జంక్షన్, జనవరి 12, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా బాపులపాడు మండల పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన బరిలుపై మండల్ లెవెల్ కమిటీ ఆధ్వర్యంలో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బాపులపాడు మండలంలోని ఎ.సీతా రామపురం, సింగన్నగూడెం గ్రామాలలో నిర్వహిస్తున్న బరిలును గుర్తించి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ ఎస్ఐ ఎం. శ్రీనివాస రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపి పాల్గొని పరిస్థితిని పర్యవేక్షించారు. అదేవిధంగా పంచాయతీ ఈవో, సంబంధిత గ్రామాల వీఆర్ఓలు కూడా ఈ చర్య ల్లో పాల్గొన్నారు. పండుగ వేళ బరిలు నిర్వహణ వల్ల శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలుగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా మండల పరిధిలో అనుమతి లేకుండా బరిలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పండుగలను సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా జరుపుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించమని విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో అధికారులందరూ పరిశీలించాలని, అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా సత్వరమే అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 12 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 2, ఇంజనీరింగ్ 4, పబ్లిక్ హెల్త్ 2, యుసిడి 3, ఎస్టాబ్లిష్మెంట్ 1 మొత్తం కలిపి 12 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, చీఫ్ ఇంజనీర్ ఐ/సి పి సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి.

## జనసేన పార్టీలో చేరిన వెలివోలు, పాపవినాశనం గ్రామస్థులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కవచం జనసేన పార్టీ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం వెలివోలులో జనసేన పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది. గ్రామ జనసేన అధ్యక్షుడు కోనేరు శ్రీనివాసరావు, పెనుమత్స కృష్ణారావు, కైతేపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వెలివోలుకు చెందిన 20మంది వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులు జనసేన పార్టీలో చేరారు. ఘంటసాల మండలం పాపవినాశనం జనసేన నేతలు డొక్కు భీమరాజు, నెరుసు రాము, కలకండ నాగమల్లేశ్వరరావు, నెరుసు గోపి ఆధ్వర్యంలో 12 మంది జనసేనలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువనేత మండలి వెంకట్రామ్లు జనసేన పార్టీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనసేన పార్టీలో చేరినవారంతా పార్టీలో ఉన్నవారితో, టీడీపీతో మమేకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఘన విజయానికి కృషిచేయాలని కోరారు. కూటమిలో సఖ్యతగా మెలగాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదేపదే చేస్తున్న దిశా నిర్దేశం ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. వెలివోలు గ్రామంలో కరకట్ట వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పీఆర్ మంత్రిగా ఇచ్చిన నిధుల నుంచి రూ.12లక్షలతో నిర్మించనున్నట్లు ప్రకటించారు. కరకట్ట రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు సాధనకు శతవిధాలా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, మత్స్యకార విభాగం రాష్ట్రనేత లంకె యుగంధర్, చల్లపల్లి, ఘం టసాల మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, కోన రాజశేఖర్, ఎంపీటీసీ సిద్ధినేని కుమార్రాజా, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, పార్టీనేతలు అడపా రాంబాబు, బాదర్ల లోలాక్షుడు, సూదాని నందగోపాల్, ప్రెస్ పూర్ణ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ రహదారులు.. వృద్ధికి జీవనాడులు






**ఎన్‌టీఆర్ జిల్లా, జనవరి 12, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారులు (ఎన్‌హెచ్) సమగ్ర ఆర్థిక వృద్ధికి జీవనాడులు అని, బెంగళూరు-కడప-విజయవాడ ఆర్థిక కారిడార్ పనుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు నమోదు కావడం రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని, రికార్డుల సాధనలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సత్యసాయి జిల్లాలో సోమవారం జరిగిన బెంగళూరు-కడప-విజయవాడ ఆర్థిక కారిడార్‌కు సంబంధించి జాతీయ రహదారి పనుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు నమోదు కార్యక్రమానికి కేంద్ర రహదారుల రవాణా మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా హాజరుకాగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆర్థిక కారిడార్ పరిధిలో జాతీయ రహదారుల అభివృద్ధి వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక రంగం బలోపేతమవుతుందని, సత్వర రవాణా సేవలు ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధితో పరిశ్రమలకు ముడిసరుకు సరఫరా సులభతరమవుతుందని, ఉత్పత్తులను మార్కెట్లకు వేగంగా తరలించేందుకు వీలవుతుందన్నారు. ఇలా పారిశ్రామిక రంగం వృద్ధి చెందితే పెట్టుబడులు పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినూత్న కార్యాచరణకు గుర్తింపుగా గిన్నిస్ రికార్డులు లభించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.



## ఆచార సాంప్రదాయాలను ప్రతి ఒక్కరుపాటించాలి

**మొవ్వ మేజర్ న్యూస్ :** హిందూ ఆచార సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఏలూరు జిల్లా నూజివీడు లలితా పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య భారతి స్వామీజీ పేర్కొన్నారు. కూచిపూడి సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో సోమవారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొంటూ వాటి ఔన్నత్యాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. హైందవ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని పేర్కొన్నారు. హిందూ సమ్మేళనం ఆహ్వాన కమిటీ సభ్యులలో ఒకరైన సోమయాజుల శ్రీరామాంజనేయ శర్మ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత శారీరక్ ప్రముఖ్ చంద్రశేఖర్, పెదముత్తేవి శ్రీకృష్ణ శ్రమం ప్రతినిధిశ్రీవాసుదేవ కృష్ణ చరణ్, పంచాంగ కర్త దీవి రామకృష్ణమాచార్యులు, డాక్టర్ పోలనఅశోక్ కుమార్, ఏ ఏం సి చైర్మన్ దోనేపూడి శివరామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత త్రిపుర సుందరి మహిళా మండలి ఆధ్వర్యంలో కోలాట భజన, ముగ్గుల పోటీలు నిర్వహించారు, తొలుత శ్రీశ్రీశ్రీ ఆదిత్యానంద భారతి స్వామీజీకి కోలాటం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.

## హిందూ సమ్మేళనం సర్వసభ్య సమావేశం



**నాగాయలంక జనవరి 12 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం పరిధిలోని నాగాయలంక గ్రామంలో హిందూ సమ్మేళనం సర్వసభ్య సమావేశం ఆర్ఎస్ఎస్ ప్రముఖులు శ్రీ రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ విద్యానంద స్వామీజీ పెద్ద కళ్ళేపల్లి ఓంకార పీఠం వాస్తవ్యులు పాల్గొని హిందూ మతం సర్వసభ్య సమావేశంలో దేశంలోని హిందువులంతా ఏకతాటిపై కలిసి మెలిసి ఉండటమే ఒకరికి ఒకరు సహాయ సహకారములు చేసుకుని, హిందూ మతంలో హిందువులంతా కలిసి మెలిసి దేశంలో పౌరులందరూ కలిసి మెలిసి కలిసికట్టుగా ఉండగలరని, భగవాన్ నామస్మరణతో, ఆచరణలో కార్యక్రమాలు చేసేదరు అని ప్రసంగించినారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు కోలాట నృత్యములతో హిందూ సంప్రదాయ రీతిలో జై శ్రీరామ్,జై జై శ్రీరామ్ అని నామకరణలతో శ్రీరామచంద్రమూర్తిని కీర్తించుచు భక్తి విన్యాసాలతో గానామృతము మధుర గీతాలను పాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముని స్మరిస్తూ నిర్వహించిన ప్రదర్శన సూపర్గలను కన్నులు విందుగా చేసినవి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆర్ఎస్ఎస్ ప్రముఖులు శ్రీరామ్ మూర్తి, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన మహిళా అధ్యక్షురాలు చిట్టా వాణి, శ్రీ రావులమ్మ వేదికను అలంకరించినారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ప్రతినిధి కోలా శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగితివి తుంగల మురళి (బిజెపి ప్రధాన కార్యదర్శి) సీనియర్ బిజెపి నాయకులు చన్నగిరి లతా మోహన్ నాగాయలంక మండల భారతీయ జనతా పార్టీ ప్రెసిడెంట్ గుడివాక శివాజీ బండ్రెడ్డి బాలకృష్ణ (బోసు)మండా మురళి మహిళా మణులు హిందూ మత సమాజ అభివృద్ధి కమిటీ సభ్యులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు పంపిణీ చేసి ఉన్నారు.

# సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు








విజయవాడ, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయత, అనురాగాలను పెంచి నూతనోత్సాహంతో ముందుకు సాగుతూ, వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మరిన్ని విజయాలను సాధించాలని సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత ఆకాంక్షించారు. సమాచార పౌర సంబంధాల శాఖ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థు డైరెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంప్రదాయబద్ధంగా రంగోలీ ముగ్గులు, రంగవల్లులు, చెరకు గడలు, బొమ్మల కొలువు, భోగిపళు ్లు, గాలిపటాలు, సాంప్రదాయ బంతిపూలతో కార్యాలయాన్ని పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా అలంకరించారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు స్వర్ణలత మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ ఉత్సాహం ప్రతి ఉద్యోగి కుటుంబంలోనూ ఆనందంతో వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తన చిన్ననాటి సంక్రాంతి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇంటి ముందు ముగ్గులు, గొబ్బెమ్మలు పెట్టడం, తెల్లవారుజామున భోగి మంటలు వేసుకుని చలి కాచుకుంటూ సంబరాలు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉండేదని అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత తెలియజేశారు. జాయింట్ డైరెక్టర్ కె.కిరణ్ కుమార్ మాట్లాడుతూ... సంక్రాంతి అంటే సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశికి ప్రవేశించే శుభ సందర్భమని, దీనివల్ల ఋతువుల్లో మార్పులు, కొత్త పంటలు, కుటుంబ సభ్యుల కలయిక జరుగుతాయని వివరించారు. సంక్రాంతి పండుగకు మన తెలుగు సంప్రదాయంలో ప్రత్యేక స్థానం ఉందని, ఎక్కడ ఉన్నా ప్రతి ఒక్కరూ తమ జన్మభూమిని చేరుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే పండుగ సంక్రాంతేనని పేర్కొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ కొత్త సంప్రదాయం భవిష్యత్తులోనూ కొనసాగాలని జాయింట్ డైరెక్టర్ కె. కిరణ్ కుమార్ ఆకాంక్షిస్తూ ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఛీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్ మాట్లాడుతూ.. సంక్రాంతి నుండి సూర్యుడు ఉత్తరం వైపు మళ్లడం (ఉత్తరాయణం) ఒక శుభ సూచకమని అన్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల కలయికతో ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఐ. సూర్యచంద్రరావు, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు

**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద 163 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ యువజనోత్సవాన్ని అంగరంగ వైభవం గా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు రేగళ్ల రఘునాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనల యుగంధర్, దాము భవాని, మైనారిటీ కో ఆప్షన్ సభ్యురాలు షేక్ నగీనా, జిల్లా ఓ బి సి మోర్చ కార్యదర్శి వి కృష్ణ కుమారి, సక్షం ర ఏవీఎస్ మూర్తి ఆర్ఎస్ఎస్ మైలవరం ఇంచార్జ్ ఎస్ వి ఎన్ సూరజ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఈ బొర్రా కిరణ్ కేక్ కటింగ్ చేసి ప్రియాంక గాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు, యువత, రైతులు, పేదల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ప్రియాంక గాంధీ బాటలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కొంటూ,ముఖ్యగా పార్లమెంట్‌లో ప్రధాని మోడీకి, ఎన్డీఏ కూటమి సభ్యులకి దీటుగా ప్రశ్నిస్తూ వారి నల్ల చట్టాలను రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తూ మరో ఇందిరమ్మను గుర్తు చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యమని పోరాడుతున్న ప్రియాంకకు ఈ సందర్భంగా నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసారు. రాబోయే రోజులలో వారి ఆధ్వర్యంలో లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది అని రాహుల్‌ను ప్రధానిని చేయటం ఖాయం అని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రసాద్,రాగల రాము, పోతూరాజు థామస్ పాల్, మొగిలి కార్తీక్, నాయకులు పాల్గొన్నారు.




### గ్రోమోర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో
## సంక్రాంతి ముగ్గుల పోటీల్లో

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో మన గ్రోమోర్ సెంటర్, మైలవరం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కారించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొని, ముగ్గులను తిలకించి, బహుమతులను అందజేశారు. తానే స్వయంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పగడాల రామకృష్ణ, గ్రోమోర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద బోధనలు యువతకు ఆదర్శం








**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద బోధనలను యువత రోల్ మోడల్‌గా తీసుకుని, తమ నైపుణ్యాలను, వ్యక్తిత్వాన్ని పెంపెందించుకోవాలని రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ యువజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యువజనోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద మాట్లాడుతూ.. వివేకానందుని బోధనలను యువత ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. వివేకానందుడు 33 సం.లు జీవించి 150 సం.ల చరిత్రను ప్రపంచానికి అందించారన్నారు. నేటి యువత మెడిటషన్ ను అలవాటుగా చేసుకుని సంకల్ప బలాన్ని పెంపెందించుకోవాలన్నారు. నేటి ఇంటర్నెట్ యుగంలో నైపుణ్యాలను పెంచుకోవడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. యువత తమ విలువైన సమయాన్ని వినోదానికి కాకుండా, కొత్త విషయాలు నేర్చుకోవడానికి కేటాయించాలన్నారు. జీవితంలో అతిపెద్ద సవాలు తమ మనస్సును నియంత్రించుకోవడమేనని, మనస్సు అదుపులో ఉంటేనే ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా సానుకూల ఆలోచనలు వస్తాయన్నారు. స్వామి వివేకానంద జీవితం, ఆయన చికాగో ప్రసంగం, ఆయన బోధనలు యువతకు గొప్ప స్ఫూర్తినిస్తాయన్నారు. ఆయన రచించిన పుస్తకాలను విద్యార్థులు చదవడం వల్ల మానసిక స్థైర్యం పెరుగుతుందన్నారు. కాశీలో కోతుల గుంపు వివేకానందుడిని వెంటాడినప్పుడు ఆయన పారిపోకుండా వాటిని ఎదుర్కొన్న సంఘటనను స్వామీజీ ఉదహరించారు. మన జీవితంలోని కష్టాలు కూడా కోతుల వంటివేనని, వాటిని చూసి పారిపోతే అవి మనల్ని ఇంకా భయపెడతాయని కానీ ధైర్యంగా ఎదుర్కొంటే అవి తొలగిపోతాయన్నారు. మన దేశ ఆధ్యాత్మికతను విదేశాలైన కొరియా, జపాన్ లాంటి దేశాలు నేటికీ విరివిగా ఆచరిస్తున్నాయన్నారు. ధృడమైన సంకల్ప శక్తితో ముందుకెళితే యువతకు విజయం సాధ్యపడుతుందని స్వామి స్థితి కంఠానంద తెలియజేశారు. యువజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎస్వీడీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 12 న స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజనోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో వ్యాస రచన, క్విజ్, డిబేట్, తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించామన్నారు. యువతకు స్తామి వివేకానంద అందించిన బోధనలు నేటికీ ఆచరణీయమన్నారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో రాష్ట్రానికి చెందిన 80 మంది పాల్గొనడం శుభ పరిణామమన్నారు. కృష్ణా జిల్లా స్టెప్, కృషి సీఈవో యూ. శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శనీయమని, ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టి దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ యువజనోత్సవాల్లో పలు కళాశాలలకు చెందిన విద్యార్ధులు పాల్గొన్నారన్నారు. అనంతరం వ్యాస రచన, క్విజ్, డిబేట్ తదితర పోటీల్లో గెలుపొందిన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరావు, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే. రమేష్, జిల్లా విద్యా శాఖ అధికారి మధుభూషణ్, సామాజికవేత్త గోళ్ల నారాయణరావు, చెస్ ఛాంపియన్ ప్రియాంక, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్ధులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్ధులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో జీడీడీపీ, తలసరి ఆదాయ వృద్ధికి కార్యాచరణ







జిల్లా కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి...

**కృష్ణాజిల్లా, మేజర్ న్యూస్ :** సోమవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్,మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, వర్చువల్గా జిల్లా కలెక్టర్లతో జి ఎస్ డి పిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన ప్రజా సేవల మెరుగుదలకు సంబంధించిన ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి పరిపాలనా సంవర్ధనకు పది సూత్రాలు ఆదాయార్జన శాఖల పనితీరు సమీక్ష, వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు పురోగతి, ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ (పిపిపీ) సహిత పెట్టుబడి ప్రతిపాదనల సమీక్ష, ఆర్టీజీఎస్ ద్వారా శాఖల ఫైళ్ళ పరిష్కార స్థితి, డిజిటల్ పరివర్తన, వాట్సాప్ గవర్నెన్స్ వంటి ఆన్లైన్ సేవలు, రెవెన్యూ శాఖ కార్యకలాపాలు, పట్టాదార్ పాసు పుస్తకాల పంపిణీ, రెవిన్యూ సమస్యల పరిష్కారం, భూమి సర్వే, 'వికసిత్ భారత్ రోజగార్, అజీవికా మిషన్ గ్రామీణ పథకం వంటి వివిధ ప్రధాన విషయాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.ఈ సమావేశం ద్వారా రాష్ట్ర ప్రగతి, మౌలిక సధుపాయాల మెరుగుదలకు దోహదపడే విధంగా ప్రభుత్వ యంత్రాంగం మరింత సమర్థవంతంగా, జవాబుదారీతనంతో పారదర్శకంగా పనిచేసే విధంగా ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి వర్చువల్గా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి పంచాయతీరాజ్ చేసి రమణ రావు డ్రామా పీడీ శివప్రసాద్ ఐ సి డి ఎస్ పి డి ఎంఎం రాణి హౌసింగ్ ఈఈ గృహ నిర్మాణ సంస్థ ఈఈ వెంకటరావు జెడ్పి సీఈవో కన్నమనాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ జిల్లా, జనవరి 12, మేజర్ న్యూస్ :** గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పాలనలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ స్ఫూర్తితో జిల్లాలో ప్రభుత్వ సేవల పంపిణీలో వేగాన్ని అందిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖర బాబు వర్చువల్గా హాజరయ్యారు. జీఎస్డీపీ, కీలక ప్రగతి సూచికలు (కేపీఐ), స్వర్ణాంధ్ర విజన్ - పది సూత్రాలు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు, పీపీపీ ప్రాజెక్టులు, పెట్టుబడుల ప్రతిపాదనలు, రియల్టైమ్ గవర్నెన్స్, రెవెన్యూ సేవలు, వీబీ- జీ రామ్ జీ యాక్ట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించి ఆయా అంశాల్లో ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో పాటు అన్ని రంగాల్లోనూ 18 శాతం సుస్థిర వృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన-పీ4 మొదలు డీప్ టెక్ వరకు స్వర్ణాంధ్ర విజన్ పది సూత్రాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కీలక ప్రగతి సూచికల్లో జిల్లా ముందంజలో ఉందని, పేదరిక నిర్మూలనకు సంబంధించిన కార్యక్రమాల అమల్లో సమష్టి కృషితో పనిచేస్తున్నామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సేవల్లో ప్రజల సంతృప్తి పరంగానూ ముందంజలో ఉన్నామని.. ఇదేవిధంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటుచేసి రెవెన్యూ సేవలను సత్వరం అందించేందుకు, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జీడీడీపీ, తలసరి ఆదాయ వృద్ధి లక్ష్యాలపైనా దృష్టిసారిస్తున్నామ ని, ఎంఎస్ఎంఈల కార్యకలాపాలను విస్తృతం చేసేందుకు కూడా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

### చేనేతలకు పండుగ పూట

## పస్తులు లేకుండా చూడండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో చేనేత రంగం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని, ఈ సంక్రాంతి పండుగ పూట కూడా నేతన్నలు ఆకలి బాధలు ఎదుర్కోకుండా ఉండాలంటే ప్రభుత్వమే ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు వీర భాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేనేత రంగం ఆందోళనకర స్థితి ఉందని ఫలితంగా రాష్ట్రంలో సుమారు ఆప్ కో చేనేత షోరూమ్లు నష్టాల్లో ఉన్నాయన్నారు. వీటిలో వందల మంది ప్రత్యక్షంగా పనిచేస్తుంటే, సుమారు లక్ష కుటుంబాలు పరోక్షంగా ఈ రంగంపైనే ఆధారపడ్డాయన్నారు. మార్కెట్లో కోట్లల్లో పైగా సరుకు అమ్మకాల లేక నిల్వ ఉందని, ఉత్పత్తి సొసైటీల్లో స్టాక్ పేరుకుపోవడంతో నేటి పరిస్థితిలో నేతకు పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చేనేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా కోట్లల్లో ఉన్నాయన్నారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితకు సోమవారం ఓర్సు వీర భాస్కర్ వినతి పత్రం అందజేశారు. చేనేత కమిషనర్ కార్యాలయంలో స్పందన లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి నెలకొందని అసంతృప్తి వ్యక్తం చేశారు. సొసైటీల్లో సరుకు కొనుగోలు, చెల్లింపులు, మార్కెటింగ్ అవకాశాలు వంటి కీలకమైన అంశాలు నిర్లక్ష్యం చెంది ఉండటమే చేనేత రంగం కుంగిపోయే పరిస్థితికి దారితీస్తోందని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేరుగా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. నిల్వలో ఉన్న కోట్ల రూపాయల సరుకును వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, బకాయి చెల్లింపులు తక్షణమే విడుదల చేయాలని, చేనేత సొసైటీలు, షోరూమ్లకు పనిచేయడానికి ప్రత్యేక ఆర్డర్లు ఇవ్వాలని, నేతన్నలకు సంక్రాంతి పండుగ సబ్సిడీ ప్యాకేజీ ప్రకటించాలని, అమరావతి చేనేత కమిషనర్ కార్యాలయం పనితీరుపై సమీక్ష జరిపి బాధ్యత విధించాలని కోరుతూ మంత్రి సవితకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. చేనేత రంగం నిలదొక్కుకోవాలంటే.. మార్కెట్ లింకేజులు పెరగాలని, ప్రభుత్వ కొనుగోలు పాలసీ బలోపేతం కావాలన్నారు. షోరూమ్లకు స్వతంత్ర ప్రమోషన్ బడ్జెట్ ఉండాలని, సొసైటీల్లో పారదర్శక వ్యవస్థ ఉండాలన్నారు. చేనేత అనేది కేవలం వృత్తి కాదు.. సంప్రదాయం అన్నారు. సంవత్సరాలు పట్టే నైపుణ్యం, వారసత్వంతో తయారయ్యే చేనేత వస్త్రాలను రక్షించడం ప్రభుత్వం, సమాజం రెండింటి బాధ్యత అన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ సామాజిక బాధ్యత



### వారసత్వ సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఉత్సాహంగా సాగిన ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేసిన బోండా సుజాత

**విజయవాడ మేజర్ న్యూస్ :** తరతరాలుగా భారతీయ సంస్కృతిలో భాగమైన వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు సతీమణి బోండా సుజాత అన్నారు. విభిన్న రంగాలకు చెందిన వ్యాపారవేత్తల సహకారంతో సోమవారం ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి రంగవల్లుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రథమ బహుమతిగా వాషింగ్ మిషన్, ద్వితీయ బహుమతిగా కలర్ టీవీ, తృతీయ బహుమతిగా మైక్రో వేవ్ ఓవెన్ సహా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ తప్పనిసరి విషయంగా మారిందని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ఒక సంస్కృతి ఉంటుందన్నారు. సంక్రాంతి పండుగతో తెలుగువారికి ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. ప్రధానంగా రైతులతోపాటు మహిళలకు కూడా ఎంతో ఇష్టమైన పండుగన్నారు. ప్రతి ఇంటి ముందు అందమైన రంగవల్లులు వేసేందుకు మహిళలు సృజనాత్మకత ప్రదర్శించడం ఈ పండుగ ప్రత్యేకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సంప్రదాయాల పరిరక్షణ కోసం "అమరావతి ఆవకాయ"లాంటి అచ్చ తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని గుర్తు చేశారు. సంప్రదాయ పరిరక్షణ కోసం ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ కోసం వ్యాపారవేత్తలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, డివిజన్ ఇంచార్జ్ నవనీతం సాంబశివరావు విజేతలకు, నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుని కార్యాలయం తరఫున చీరలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమాన్ని కేకే ఏజెన్సీస్ అధినేత, విజయవాడ మధ్య నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.ఎస్.టి. కుమార్, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, సత్యం ప్రింటర్స్ అధినేత నీలి శరణ్ సాయి పర్యవేక్షించారు. రంగవల్లుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా భారతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విశ్వభారతి, మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ వ్యవహరించారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వృందా ఇన్ఫో సర్వీసెస్, శ్రీనిధి డెంటల్ హాస్పిటల్, త్రిపుర ఫుడ్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999